https://epaper.manasamajam.com Contact No. 9989788438, 9505285656

# మన సమాజం

తెలుగు డిజిటల్ దిన పత్రిక

Truth towards the Society

చైర్మెన్ : పార్వతి సురేష్ కుమార్ ఎడిటర్ : పార్వతి రాజేష్ కుమార్

సంపుటి : 01 సంచిక : 329 ఆదివారం 15-2-2026 పేజీలు : 4

రిపోర్టర్స్ కావలెను

మన సమాజం
Truth towards the Society


మన సమాజం తెలుగు డిజిటల్ దినపత్రికలో
నిఖార్సైన జర్నలిస్టుగా నిలబడాలనుకుంటున్నారా?
అన్ని తరహా వార్తలు, కథనాలు ఎలాంటి ఆంక్షలు లేకుండా
రాయాలని కోరుకుంటున్నారా?
తెలంగాణ వ్యాప్తంగా అన్ని జిల్లాలు, మండలాలల్లో
పనిచేసేందుకు విలేఖరులు కావలెను...
మీ కలాలకు పదును పెట్టండి.

సంప్రదించవలసిన నెంబర్లు
9989788438, 9505485656.

## 17న రైతు భరోసా

**యాసంగి పెట్టుబడిసాయం అందించనున్న ప్రభుత్వం**

**1.46 కోట్ల ఎకరాలకు అందించేలా ప్రణాళిక**



హైదరాబాద్, ఫిబ్రవరి 14

రాష్ట్రంలోని లక్షలాది మంది అన్నదాతలు ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న 'రైతు భరోసా' నిధుల విడుదలకు ముహూర్తం ఖరారైనట్లు తెలిసింది. ఈ నెల 17న రైతులకు పెట్టుబడిసాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రయత్నిస్తోంది. యాసంగి సీజన్‌కు సంబంధించి పెండింగ్‌లో ఉన్న ఈ నిధులను ఒకే విడతలో రైతుల ఖాతాల్లో జమ చేసేందుకు కసరత్తు వేగవంతం చేసినట్లు అధికార వర్గాల ద్వారా తెలిసింది. రైతులకు సాగు పెట్టుబడికి ఇబ్బంది కలగకుండా ఉండేందుకు వారి ఖాతాల్లో నగదు జమ చేయాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇప్పటికే అధికారులకు దిశానిర్దేశం చేశారు. మునిసిపల్ ఎన్నికల కోడ్, ఇతర సాంకేతిక కారణాల వల్ల ఆలస్యమైన ఈ ప్రక్రియను ఇప్పుడు వేగవంతం చేశారు. విత్తనాలు, ఎరువుల కొనుగోలుకు డబ్బు అవసరమైన తరుణంలో ప్రభుత్వం రైతు భరోసా విడుదల చేస్తే తమకు ఎంతో ఊరట కలుగుతుందని రైతులు భావిస్తున్నారు. రాష్ట్రంలో ఖరీఫ్ సీజన్‌లో 69,39,548 మంది రైతులకు ఎకరానికి రూ.6వేల చొప్పున రూ.8,744.13 కోట్లు రైతు భరోసా కింద ఇచ్చారు. దాదాపు 1,45,73,000 ఎకరాలకు నిధులు అందించారు. ఈ యాసంగిలోనూ దాదాపు 1.46 కోట్ల ఎకరాలకు రైతు భరోసా అందనుంది. రైతు భరోసా కోసం ప్రభుత్వం రూ.9వేల కోట్లను ఖర్చు చేయనుంది. ప్రభుత్వం నుంచి దీనిపై అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది.

# చేజిక్కించుకోండి

## హంగ్ వచ్చిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లలో కాంగ్రెస్‌కు సాఫీగా అధికారం దక్కాలి

- ఏమాత్రం అవకాశమున్నా వదలొద్దు
- ఎవరొచ్చినా కాదనకుండా పార్టీలో చేర్చుకోవాలి
- కొత్తగూడెం సీపీఐకి.. భైంసా మజ్లిస్‌కు ఇద్దాం
- మంత్రులు బాగా పనిచేశారు.. భేష్
- పురపాలక సంఘాలను దేశంలోనే
- ఆదర్శంగా తీర్చిదిద్దేలా చర్యలు చేపడదాం
- ఇదే ఊపుతో పరిషత్ సంగ్రామంలో గెలుద్దాం
- త్వరలోనే జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికలు!
- మంత్రులతో భేటీలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 14

రాష్ట్రంలో హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను 'చే'జిక్కించుకోవాలని.. కాంగ్రెస్‌కు సాఫీగా అధికారం దక్కేలా చూడాలని మంత్రులకు సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏమాత్రం అవకాశమున్నా వదులుకోవద్దని.. పార్టీపై అభిమానంతో ఎవరొచ్చినా కాదనకుండా చేర్చుకోవాలని సూచించారు. నిజామాబాద్ కార్పొరేషన్‌లో మజ్లిస్ తోడు అవసరమైన నేపథ్యంలో కాంగ్రెస్‌కు మేయర్, మజ్లిస్ కు డిప్యూటీ మేయర్ పదవులు దక్కేలా చూసుకోవాలని చెప్పారు. కరీంనగర్ కార్పొరేషన్, బోధన్, జగిత్యాల, జహీరాబాద్‌లో మజ్లిస్ సహకారం తీసుకుని, భైంసా మునిసిపాలిటీని మజ్లిస్ కు ఇద్దామని నిర్దేశించారు. మునిసిపల్ ఎన్నికల ఫలితాలపై శనివారం హైదరాబాద్‌లోని మర్రిచెన్నారెడ్డి మానవ వనరుల కేంద్రంలో మంత్రులతో సీఎం సమావేశమయ్యారు. భేటీకి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, సీతక్క, వివేక్ వెంకటస్వామి, మహ్మద్ అజారుద్దీన్, వాకిటి శ్రీహరి, అడ్లూరి లక్ష్మణ్‌కుమార్, టీపీసీసీ అధ్యక్షుడు బి.మహేశ్‌కుమార్‌గౌడ్, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, సుదర్శన్‌రెడ్డి, ప్రణాళిక సంఘం వైస్‌ఛైర్మన్ చిన్నారెడ్డి హాజరవగా, వర్చువల్ విధానంలో మంత్రులు ఉత్తమ్, తుమ్మల, ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, ఏఐసీసీ కార్యదర్శులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలపై చర్చించారు. హంగ్ ఫలితాలు వచ్చిన మునిసిపాలిటీలు, కార్పొరేషన్లను దక్కించుకునే బాధ్యతలను మంత్రులు, నేతలకు సీఎం అప్పగించారు. నిజామాబాద్ కార్పొరేషన్ మేయర్ ఎన్నిక ప్రక్రియ బాధ్యతను మంత్రి ఉత్తమ్, పీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్‌కు, జగిత్యాల మున్సిపాలిటీ బాధ్యతలు మంత్రి అడ్లూరి లక్ష్మణ్‌కు, కరీంనగర్ కార్పొరేషన్ బాధ్యతలు మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్‌లకు, జహీరాబాద్ బాధ్యతలు మంత్రి దామోదర రాజనర్సింహకు, బోధన్ బాధ్యతలు సలహాదారు సుదర్శన్‌రెడ్డికి అప్పగించారు. మిగతా చోట్ల కూడా పరస్పర సహకారంతో ముందుకెళ్లాలని సూచించారు. పార్టీలో చేరేవారిని ఆహ్వానించాలని.. కాంగ్రెస్ పార్టీపై అభిమానంతో వచ్చేవారిని కాదనకుండా చేర్చుకోవాలని సీఎం నిర్దేశించారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో స్వతంత్రులు, ఇతరుల మద్దతు లభిస్తే పీఠం దక్కించుకునేందుకు ప్రయత్నించాలని, ఏ మాత్రం అవకాశమున్నా వదులుకోవద్దని మంత్రులకు సీఎం సూచించారు.

### కొత్తగూడెం సీపీఐకే ఇద్దాం

కొత్తగూడెం కార్పొరేషన్ ఎన్నికల్లో సీపీఐ గణనీయ సంఖ్యలో సీట్లు సాధించిన నేపథ్యంలో ఆ పార్టీకే మేయర్ పదవి దక్కేలా సహకారం అందించాలని సీఎం సూచించారు. జాతీయ స్థాయిలో, రాష్ట్రస్థాయిలో సీపీఐతో అవగాహన ఉందని, వాస్తవానికి పురపాలక ఎన్నికలకు ముందే సీపీఐతో పొత్తు కుదుర్చుకోవాల్సి ఉన్నా స్థానిక పరిస్థితులతో సాధ్యం కాలేదని గుర్తు చేశారు. సీపీఐతో చర్చలు జరిపే బాధ్యతను ఏఐసీసీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి మీనాక్షి నటరాజన్, టీపీసీసీ చీఫ్ మహేశ్‌గౌడ్, మంత్రి పొంగులేటి, ఏఐసీసీ కార్యదర్శి వంశీకి అప్పగించారు.

### ఇదే ఊపుతో పరిషత్ ఎన్నికలకు..

రానున్న జిల్లా, మండల ప్రజాపరిషత్ ఎన్నికల్లో ఇదే ఊపుతో ముందుకు వెళ్లాలని మంత్రులకు సీఎం దిశానిర్దేశం చేశారు. త్వరలోనే ఎన్నికల నోటిఫికేషన్ వచ్చే వీలుందని.. పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల స్ఫూర్తితో విజయం సాధించేలా వ్యూహాలు అమలు చేయాలని సూచించారు. మున్సిపల్ ఎన్నికల్లో మంచి ఫలితాలు సాధించారని మంత్రులను సీఎం రేవంత్‌రెడ్డి అభినందించారు. అంతా కలసికట్టుగా పనిచేయడం వల్లే మంచి ఫలితాలు సాధించామన్నారు. గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను ప్రజాప్రభుత్వం రెండేళ్లలో చేసి చూపించిందని.. సంక్షేమ పథకాలు, ప్రజా పాలనపై ప్రజల నమ్మకానికి మున్సిపల్ ఫలితాలే నిదర్శనమని పేర్కొన్నారు.

ఈ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై

## ఉండదు

హంగ్ వచ్చిన చోట్ల తమకే అనుకూలం

3



## 2 మావోయిస్టు డంప్‌ల గుర్తింపు

**సుకుమా జిల్లాలో మావోయిస్టు స్మారక స్తూపం కూల్చివేత**

**చర్ల, ఫిబ్రవరి 14 :** ఛత్తీస్‌గఢ్‌లోని అడవుల్లో రెండు వేర్వేరు చోట్ల మావోయిస్టు పార్టీ డంప్‌లను శనివారం కేంద్ర భద్రతా బలగాలు గుర్తించాయి. మావోయిస్టుల కదలికలు ఉన్నాయన్న సమాచారం మేరకు కేంద్ర భద్రతా బలగాల కూంబింగ్‌లో కాంకేర్-నారాయణపూర్ జిల్లాల సరిహద్దుల్లోని బీనగూడ-చొటేబేతియా, కర్రె గుట్టల్లో ఈ డంప్‌లు దొరికాయి. ఈ డంప్‌ల్లో మావోయిస్టు పార్టీ వస్తువులు, తుపాకులు, బీజీఎల్స్ లాంచర్లు, ఐఈడీ సహా ఇతర పేలుడు పదార్థాలు లభ్యమయ్యాయి. సుకుమా జిల్లాలోని అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన భారీ స్మారక స్థూపాన్ని శనివారం కేంద్ర బలగాలు కూల్చేశాయి.

ప్రజా సంక్షేమానికి ప్రజలు

## ఇచ్చిన తీర్పు

రాహుల్‌గాంధీ



3

# కాంగ్రెస్ వల్లే ప్రమాదంలో దేశభద్రత

**అస్సాంలో చొరబాట్లకు ఆ పార్టీయే కారణం.. ఈశాన్య రాష్ట్రాలను కాంగ్రెస్ నిర్లక్ష్యం చేసింది**


**గువాహటి సభలో ప్రధాని నరేంద్రమోదీ**

**గువాహటి, ఫిబ్రవరి 14:** దేశాన్ని సుదీర్ఘకాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలు, భయం, అభద్రతాభావంతో దేశ భద్రత ప్రమాదంలో పడిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ విమర్శించారు. ఈశాన్య రాష్ట్రాల్లో ముఖ్యంగా అస్సాంలోకి పొరుగు దేశాల నుంచి చొరబాట్లను ఆ పార్టీ ప్రోత్సహించిందని ఆరోపించారు. వచ్చే నెలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న అస్సాంలో ప్రధాని మోదీ శనివారం పర్యటించారు. రోజంతా సాగిన ఈ పర్యటనలో దాదాపు రూ.5,500 కోట్ల విలువైన అభివృద్ధి పనులను ప్రారంభించారు. ఈశాన్య రాష్ట్రాలోనే తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్ఎ?ఫ)ను ప్రారంభించారు. మోదీ ప్రయాణించిన సీ-130జే విమానం నేరుగా ఆ రన్‌వే పైనే దిగటం విశేషం. అనంతరం గువాహటిలో ఏర్పాటు చేసిన సభలో ప్రధాని ప్రసంగించారు. 'ముస్లింలీగ్ వల్ల నాడు దేశవిభజన జరిగింది. కానీ నేడు ఎంఎంసీ (మావోయిస్టు, ముస్లిం, కాంగట?(ప్ర)లు తయారయ్యాయి. వీటిపట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. చొరబాటుదారులను కాంగ్రెస్ కాపాడుతోంది. బీజేపీ మాత్రం అక్రమ చొరబాట్లకు పూర్తిగా అడ్డుకట్ట వేయాలని కృతనిశ్చయంతో ఉంది. అస్సాంకు వచ్చే ఐదేళ్లు చాలా ముఖ్యమైన సమయం. కాంగ్రెస్ గతంలో అధికారంలో ఉన్నప్పటికంటే గత పదేళ్లుగా అధికారం లేకపోవటం వల్ల మరింత ప్రమాదకరంగా మారింది' అని ఆరోపించారు. కాగా, అస్సాం వరకు వచ్చిన ప్రధాని మోదీ.. 2023 నుంచి జాతుల ఘర్షణతో నలిగిపోతున్న మణిపూర్‌లో కూడా పర్యటించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది. గువాహటిని, ఉత్తర గువాహటిని కలుపుతూ రూ.3,030 కోట్లతో బ్రహ్మపుత్ర నదిపై నిర్మించిన ఆరు వరుసల వంతెనను ప్రధాని శనివారం ప్రారంభించారు. వంతెనపై కాసేపు నడిచారు. దీనిని కుమార్ భాస్కర్ వర్మ సేతు అని పిలుస్తున్నారు. ఇది ఈశాన్య రాష్ట్రాల్లో మొదటి ఎక్స్‌ట్రాడోస్డ్ ప్రెస్ స్ట్రెస్డ్ కాంక్రీట్ (పీఎ?ససీ) వంతెన. ఈ రకం వంతెనలను బలమైన ఉక్కు తీగలతో బిగించి భూకంపాలను తట్టుకొనేలా నిర్మిస్తారు. గువాహటిలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)ను కూడా ప్రధాని ప్రారంభించారు. ఇటు బంగ్లాదేశ్ నుంచి అటు చైనా నుంచి ఈశాన్య రాష్ట్రాలకు ప్రమాదం పెరుగుతున్న నేపథ్యంలో ఆ ప్రాంతంలో భారత్ ఓ



చరిత్రాత్మక ఘట్టాన్ని ఆవిష్కరించింది. ఈశాన్య రాష్ట్రాల్లోనే తొలి ఎమర్జెన్సీ ల్యాండింగ్ ఫెసిలిటీ (ఈఎల్ఎ?ఫ)ని ప్రధాని నరేంద్రమోదీ అస్సాంలోని మోరన్‌లో శనివారం ప్రారంభించారు. వాయుసేనకు చెందిన సీ130జే విమానంలో ఆయన స్వయంగా ఆ ఈఎల్ఎ?ఫపై దిగారు. దీనిని 37వ (ఎన్‌హెచ్ 127) నంబర్ జాతీయ రహదారిపై మోరన్ బైప్ష?సలో నిర్మించారు. సాధారణ సమయంలో ఇది హైవేగా ఉపయోగపడుతుంది.

## ఇండియా వర్సెస్ పాకిస్థాన్‌కు వాన పడే ఛాన్స్



కొలంబో: టీ20 వరల్డ్‌కప్‌లో ఆదివారం పాకిస్థాన్, భారత్ మధ్య మ్యాచ్ జరగనున్నది. ఉత్కంఠభరిత ఆ పోరు కోసం రెండు జట్లూ సిద్ధం అవుతున్నా యి. అయితే ఆ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో మ్యాచ్ జరగనున్నది. అక్యూవెదర్ ప్రకారం.. ఆదివారం కొలంబోను వంద శాతం మేఘాలు కమ్ముకోనున్నాయి. సాయంత్రం వేళ సుమారు 13 శాతం మాత్రమే వర్షం పడే ఛాన్సు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శ్రీలంక వాతావరణ హెచ్చరిక జారీ చేసింది.

మిగతా 3లో...

## 25 వేల అగ్నివీర్ పోస్టులకు నోటిఫికేషన్

**ఏప్రిల్ 1 వరకు దరఖాస్తుకు అవకాశం**

**అల్వాల్, ఫిబ్రవరి 14**

భారత సైన్యంలో అగ్నివీర్ నియామకాలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు రక్షణ శాఖ అధికారులు తెలిపారు. 2026-2027 సంవత్సరానికి సంబంధించి జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, స్టోర్ కీపర్ టెక్నికల్, ట్రేడ్స్‌మన్, సోల్జర్ ఫార్మా, సోల్జర్ టెక్నికల్ వంటి పలు విభాగాల్లో 25 వేలకు పైగా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. రిజిస్ట్రేషన్ ప్రక్రియ ఈ ఏప్రిల్ 1 వరకు కొనసాగనుందని వెల్లడించారు. పోస్టును అనుసరించి టెన్త్ లేదా ఇంటర్ అర్హతలు కలిగి ఉండాలని.. ఆసక్తి గల అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్ ?జౌజన్నె?జన్నె?ఛీజన్నె?టర్ఝుడ.న్న?జీఛి.జన్నె?లో దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అభ్యర్థుల గరిష్ఠ వయోపరిమితి 22 ఏళ్లు ఉంటుందని.. ఎంపిక ప్రక్రియలో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ), రిక్రూట్‌మెంట్ ర్యాలీ, డాక్యుమెంట్ వెరిఫికేషన్‌ను మూడు విడతలుగా నిర్వహిస్తారని వివరించారు.



## దుర్గామాత ఆలయంలో జిఎం ప్రత్యేక పూజలు..



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14, (మన సమాజం):** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ ఉపరితల గని కార్యాలయం వద్దగల దుర్గామాత ఆలయంలో శనివారం నిర్వహించిన హోమంలో ఏరియా జిఎం రాధాకృష్ణ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. త్వరలో ప్రారంభించబోయే మెగా ఓసీకి ఎలాంటి ఆటంకాలు కలగకుండా అమ్మవారి దీవెనలు ఉండాలని పూజలు చేశారు. ఓసిలో పని చేసే కార్మికులు, అధికారులు సమన్వయంతో పని చేస్తూ ప్రమాదాలకు గురికాకుండా అమ్మవారిని వేడుకున్నట్లు జిఎం తెలిపారు. ఈ హోమంలో ఏరియా ఉన్నతాధికారులు, కార్మికులు పాల్గొన్నారు.

## రెండవ వార్డు కౌన్సిలర్‌కు ఘన సన్మానం



**రామకృష్ణాపూర్, ఫిబ్రవరి 14,(మన సమాజం):** క్యాతనపల్లి మున్సిపల్ ఎన్నికల్లో రెండవ వార్డు నుండి కాంగ్రెస్ కౌన్సిలర్ గా గెలుపొందిన పుల్లూరి తిరుమల-కళ్యాణ్‌ను మార్త మారుతి అధ్వర్యంలో శనివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వార్డు అభివృద్ధి తిరుమల-కళ్యాణ్ తో సాధ్యమని ప్రజలు విశ్వసించి గెలిపించడం సంతోషదాయకన్నారు. గెలుపొందిన వారు ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండి ప్రజా సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని సూచించారు. గెలుపుకు కృషి చేసిన వారికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నందిని కృష్ణ, పుల్లూరి సుధాకర్, శ్రీనివాస్, చంద్రమోహన్, చాంద్ పాషా, రవి, తిరుపతి, రవి, వెంకటేష్, పోషం, సతీష్, బానేష్, అరుణ్ కుమార్, కిరణ్ కుమార్, విష్ణు, అభిరాం, పాల్గొన్నారు.

## అసోంలో హిమంత హాలాహలం

సోషల్ మీడియా వివేక రాహిత్య ప్రమాణాల ప్రకారం చూసినా భారతీయ జనతా పార్టీ అసోం శాఖ ఎక్స్ హ్యాండిల్‌లో పోస్ట్ చేసిన ఓ వీడియో నాగరిక విలువల మరింత భ్రష్టత్వానికి అద్దం పట్టింది. ఇరవై నాలుగు గంటల వ్యవధిలోనే తొలగించివేసిన ఆ వీడియోలో అసోం ముఖ్యమంత్రి హిమంత బిశ్వశర్మ ఇద్దరు వ్యక్తుల (ఒకరు చిన్న టోపీ ధరించిన వ్యక్తి కాగా మరొకరు నిండు గడ్డంతో ఉన్న వ్యక్తి)పై ఎయిర్ రైఫిల్‌ను పాయింట్ బ్లాంక్ రేంజ్‌లో గురిపెట్టి ఉన్న దృశ్యం కనిపిస్తుంది. బంగ్లాదేశీ ముస్లిం వలసకారులకు వ్యతిరేకంగాను, అసోం ప్రజల అస్తిత్వాన్ని కాపాడడమే లక్ష్యంగా ఆ వీడియోను రూపొందించినట్టు చెబుతున్నారు. అయితే అందులోని హింసాత్మక మతతత్వ దృశ్యాలను గమనిస్తే అంతకంటే కక్షపూరిత ప్రవర్తన మరొకటి ఉండదని స్పష్టమవుతుంది. ఒక రాష్ట్ర ముఖ్యమంత్రి, రాజ్యాంగబద్ధంగా ఎన్నికైన నాయకుడు ముస్లింలపై తుపాకీ గురిపెట్టడమనేది రాజ్యాంగ బాధ్యతల ఉల్లంఘనకు ఒక భయంకర ఉదాహరణ. జిత్తులమారి నాయకుడు అయిన హిమంత అటువంటి వీడియో ఉన్న విషయం తన దృష్టికి రాలేదని అన్నారు. ఆయన వాదాన్ని అంగీకరించేవారు బహుశా ఎవరూ ఉండరు. బీజేపీ అసోం విభాగం స్వయంగా సామాజిక మాధ్యమాలలో పోస్ట్ చేసిన వీడియో అది. సోషల్ మీడియాలో వైరల్ అయిన ఆ వీడియోను తొలగించే సమయానికి దాన్ని పదిలక్షల మందికి పైగా వీక్షించారు. హిమంత రాజకీయ వైఖరులు తెలిసినవారు ఆ వీడియో గురించి ఆశ్చర్యపోరు. ఇప్పటికి చాలా నెలలుగా 'మియా' (అసోంలో బెంగాలీ మాట్లాడే ముస్లింల గురించి మొరటుగా ప్రస్తావించే పదమది) లకు వ్యతిరేకంగా జరుగుతున్న ఒక విషపూరిత ప్రచారానికి హిమంత నాయకత్వం వహిస్తున్నారు. ఆర్థిక కార్యకలాపాల నుంచి 'మియా'లను బహిష్కరించాలని కూడా ఆయన పిలుపునిచ్చారు. దుకాణదారులు, కూరగాయల విక్రేతలు, ఆటో రిక్షా డ్రైవర్లు మొదలైన వారందరినీ ఆర్థిక జీవనం నుంచి బహిష్కరించాలని ఆయన నిక్కచ్చిగా చెబుతున్నారు. ఇటువంటి వైఖరిని అనుసరిస్తున్నందుకు ఆయనేమీ విచారం వ్యక్తం చేయలేదు. ఎటువంటి సంజాయిషీలు ఇవ్వలేదు. అసోం సాంస్కృతిక-నాగరికతా విలువలను సంరక్షించుకునేందుకు 'మియా'ల బహిష్కరణ తప్పనిసరి అని ఆయన గట్టిగా వాదిస్తున్నారు. ముస్లింలను నిందిస్తూ తాను నిరంతరమూ చేస్తోన్న వ్యాఖ్యలు, ప్రకటనలు మొదలైనవి ఎన్నికలలో లబ్ధి చేకూరుస్తాయని హిమంత విశ్వసిస్తున్నట్టుగా కనిపిస్తోంది. అధికార దుర్వినియోగంతో ముఖ్యమంత్రి, ఆయన కుటుంబమూ అపరిమితమైన ఆస్తులు సమకూర్చుకున్నారని కాంగ్రెస్ పార్టీ తీవ్ర ఆరోపణలు చేస్తోంది. హిమంత రెచ్చగొడుతున్న మతతత్వ భావోద్రేకాలు ఆ ఆరోపణల నుంచి ప్రజల దృష్టిని మళ్లించడమే కాకుండా, వారి మధ్య మతపరమైన విభేదాలనూ సృష్టిస్తున్నాయి. 'బయటి వ్యక్తి'పై ఆగ్రహం, అసహ్యం అసోం సామాజిక జీవన రంగాలలో దశాబ్దాల నుంచీ భాగంగా ఉంటూ వస్తోంది.

# బాంబుల బ్యాచుకా.. భాధ్యతలు మోసిన వారికా..?

## - మంత్రికి ఛాలెంజ్‌గా మారిన మున్సిపల్ చైర్మన్ ఎంపిక

**- పదవి తమకేనని ప్రకటించుకుంటున్న ఆశావాహులు - మంత్రిని ప్రసన్నం చేసుకునేందుకు విశ్వ ప్రయత్నాలు**




**చెన్నూరు ఫిబ్రవరి 14(మన సమాజం)** చెన్నూరు మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధించిన వేళ మంత్రికి కొత్త ఛాలెంజ్ ఎదురయిందనే చర్చ స్థానికంగా జోరుగా సాగుతుంది. చైర్మన్ ఎంపికకు కావలసిన కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో ఉండగా మున్సిపల్ చైర్ పర్సన్ పదవికి అర్హురాలైన వారెవరనేది మంత్రికి సవాలుగా మారింది. ఆశావాహుల్లో ఒకరు 9వ వార్డు కౌన్సిలర్ సునీత భర్త సుశీల్ గత కొన్నేళ్లుగా మంత్రి అడుగుజాడల్లో నడుస్తూ, పార్టీ గెలుపులో కీలక పాత్ర పోషించిన వాడు కాగా మరొకరు 2వ వార్డుకు చెందిన శనిగకుంట మత్తడి పేల్చివేతలో కీలక సూత్రదారి భార్య చైర్మన్ రేసులో ఉన్నారనే గుసగుసలు వినిపిస్తున్నాయి. ప్రతిపక్ష పార్టీలకు చెందిన ఏడుగురు కౌన్సిలర్లు విద్యావంతులే అవడంతో రానున్న రోజుల్లో జరగబోయే కౌన్సిల్ సమావేశాలలో చైర్మన్ విద్యావంతురాలైతేనే ప్రతిపక్ష కౌన్సిల్లర్లకు దీటైన జవాబు ఇవ్వగలదని, పట్టణ ప్రజలకు సైతం సరైన న్యాయం జరుగుతుందని పట్టణ ప్రజలు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. కనీస అవగాహన లేని వారికి మున్సిపల్ పగ్గాలు అందిస్తే రానున్న రోజుల్లో కాంగ్రెస్ పార్టీకి కష్టాలు తప్పవని, కొత్తగా ఎన్నికైన వారిలో ఐదుగురు సభ్యులు మొట్టమొదటిసారిగా ఎన్నికైన వారే అయినా ప్రజా సమస్యలపై పోరాడు తామని ప్రజలకు వాగ్దానాలు చేసి రాజకీయాలకు వచ్చిన వారేనని, ఇటువంటి సందర్భాలలో మున్సిపల్ సమావేశాలలో వారు ప్రతి సమస్యను ఎండగడుతూ ఒత్తిడి తీసుకు వస్తారనేది జగమెరిగిన సత్యం. గెలిచిన పాలకవర్గ సభ్యులు పట్టణ అభివృద్ధికి సహకరించకపోతే ప్రజల నుండి కూడా విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తుందని, మంత్రి నియోజకవర్గం కావడంతో పట్టణంలోని ప్రజల సమస్యలను పట్టణాభివృద్ధికి సరి అయిన ప్రణాళికలు తయారుచేసి మంత్రికి వివరించాల్సిన అవసరం కూడా ఉంటుందని, అంతేకాకుండా మంత్రికి రాబోయే ఎన్నికలలో కూడా చైర్పర్సన్ కీలక బాధ్యతలు పోషించే అవసరం ఉంటుందనే విషయాన్ని గమనించి చైర్పర్సన్ ఎంపిక విషయంలో మంత్రి సరి అయిన నిర్ణయం తీసుకోకపోతే భవిష్యత్తులో సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

# గద్దర్ అవార్డులు.. వేడుక మాత్రమేనా?



స్టేట్ అవార్డులు కేవలం వేడుకలు కావు, అవి ప్రభుత్వం తన సాంస్కృతిక ప్రాధాన్యాలను ప్రకటించే జబశ్రీబతీఖశ్రీ ర్ఘవఎవత్ం. మెయిన్ స్ట్రీమ్‌లో ఎవరిని గౌరవిస్తామో, ఏ కథలకు పట్టం కడతామో, అదే ఆ సమాజపు దృక్పథాన్ని నిర్వచిస్తుంది. తెలంగాణ ప్రభుత్వం ప్రారంభించిన 'గద్దర్ అవార్డులు' కూడా అలాంటి సంకేతమే, తెలంగాణ తన సినిమాను తానే నిర్వచించుకునే తొలి అధికారిక అడుగు. ప్రతి కొత్త అడుగుతో పాటు ప్రశ్నలూ పుడతాయి: "ఈ అవార్డులు తెలంగాణ సినిమాలకే పరిమితం కావాలి" అని కొందరు అడుగుతున్నారు. "తెలంగాణ ప్రజల డబ్బు ఆ రాష్ట్ర సినిమాలకే అందాలి కదా" అన్నది మరొక వాదన. "గద్దర్ పేరుకు సినిమా రంగానికి సంబంధం ఏమిటి?" అన్న సందేహం మరోవైపు. ఈ ప్రశ్నలు వేర్వేరు రూపాల్లో ఉన్నా, వీటి వెనుక ఉన్న అసలు ప్రశ్న ఒక్కటే-- 'తెలంగాణ సినిమా పట్ల ప్రభుత్వ దృష్టికోణం ఏమిటి?' అన్నది. ఈ చర్చకు ముందుగా ఒక ప్రాథమిక సత్యాన్ని అర్థం చేసుకోవాలి. అసలు సినిమాలకు అవార్డులు ఎందుకు ఇస్తారు? అవార్డులు వ్యక్తుల్ని మాత్రమే గౌరవించవు, అవి విలువలను గౌరవిస్తాయి. ఒక ప్రభుత్వం "ఇది ఉత్తమ సినిమా" అని ప్రకటించినప్పుడు, అది కేవలం ప్రశంస కాదు. "మేము ఈ తరహా కథలను ప్రోత్సహిస్తున్నాం" అనే విధాన సంకేతం. అవార్డులు పరిశ్రమకు ఒక నైతిక దిశను సూచిస్తాయి. కొత్త దర్శకులకు ధైర్యాన్ని ఇస్తాయి. మంచి కథలకు మార్కెట్ విలువను పెంచుతాయి. అందుకే అవార్డులు కేవలం పతకాలు కాదు, పరిశ్రమను మలిచే సాఫ్ట్ పాలసీ సాధనాలు. అయితే ఇక్కడే ఒక కీలకమైన ప్రశ్న ఎదురవుతోంది, "ఉత్తమ సినిమా అంటే ఏమిటి?" ఉత్తమ సినిమా అంటే, కేవలం ఎక్కువ వసూళ్లు సాధించిన సినిమా కాదు. స్టార్ హీరో ఉన్న సినిమా కాదు. భారీ బడ్జెట్ సినిమా కూడా కాదు. నిజమైన ఉత్తమ సినిమా అంటే, Artistic Merit, Social Relevance, Cultural Representation ఈ మూడు కలిసిన సమ్మేళనం. ఈ ప్రమాణాలు లేని అవార్డులు అసలు అవార్డులే కాదు. ఇప్పుడు గద్దర్ అవార్డుల విషయానికి వస్తే, గద్దర్ సినిమా వ్యక్తి కాకపోవచ్చు. కానీ ఆయన ఒక ప్రజా సాంస్కృతిక ఉద్యమం. అణచివేయబడిన గొంతుల ప్రతినిధి. అధికారాన్ని ప్రశ్నించిన ధిక్కార స్వరమతడు. అలాంటి వ్యక్తి పేరుతో అవార్డులు ఇవ్వడం అంటే, సినిమాను కేవలం వినోద పరిశ్రమగా కాక, సామాజిక బాధ్యత గల కళగా చూడటం. ఈ సంకేతం రాజకీయంగా, సాంస్కృతికంగా చాలా శక్తిమంతమైనది. అందువల్ల గద్దర్ అవార్డుల రూపకల్పన కూడా ఆ విలువలను ప్రతిబింబించే విధంగా ఉండాలి. తెలంగాణ ప్రభుత్వం ఈ అవార్డులను ప్రారంభించిన ప్రధాన ఉద్దేశం, తెలంగాణ సినిమా వాతావరణాన్ని బలోపేతం చేయడమే అయితే, అవార్డుల విధానం సహజంగానే అదే దిశలో రూపొందాలి. తెలంగాణ నేపథ్యం, తెలంగాణ అనుభవం, తెలంగాణ దృష్టికోణం ప్రతిబింబించే చిత్రాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇవ్వడం అంటే అది ఒక కొత్త రాష్ట్రం తన సాంస్కృతిక స్వరాన్ని బలోపేతం చేసుకునే న్యాయమైన ప్రయత్నం. 'అవార్డుల పేరిట, తెలంగాణ ప్రజల డబ్బు ఇతర రాష్ట్రాల సినిమాల కోసం ఎందుకు ఖర్చు చెయ్యటం?" అని కొందరు విమర్శిస్తున్నారు. ఏ రాష్ట్ర వనరులు ఆ రాష్ట్ర సృజనాత్మక వాతావరణాన్ని బలోపేతం చేయడానికి మాత్రమే వినియోగించాలి అన్న ఆకాంక్ష సహజమే. కానీ దీనికి పరిష్కారం విభజన రేఖలు గీయడం కాదు, పారదర్శకమైన, న్యాయమైన విధానాలు రూపొందించడం. ఉమ్మడి తెలుగు సినిమా వారసత్వాన్ని గౌరవిస్తూ, అదే సమయంలో తెలంగాణకు ప్రత్యేకమైన సాంస్కృతిక అవసరాలను ప్రతిబింబించే విధానమే సరైన మార్గం. అవార్డులు ఓపెన్ కేటగిరీలుగా ఉండొచ్చు, కానీ తెలంగాణ కథలకు ప్రత్యేక ప్రాధాన్యం, స్పష్టమైన ప్రమాణాలు, పారదర్శక జ్యూరీ విధానం తప్పనిసరి. ఇక్కడే మరో సున్నితమైన తాత్విక సమస్య ముందుకు వస్తోంది. గద్దర్ పేరుతో ఇచ్చే అవార్డులు పూర్తిగా సాధారణ ప్రభుత్వ అవార్డుల్లా ఉండగలవా? గద్దర్ విలువలకు విరుద్ధమైన భావజాలంతో రూపొందిన చిత్రాలకు అవార్డులు ఇవ్వడం, ఆ పేరుకు ఉన్న ఆత్మను బలహీనపరిచే ప్రమాదం ఉంటుంది. అదే సమయంలో మరో నిజం కూడా ఉంది. ప్రభుత్వ అవార్డులు ప్రజల డబ్బుతో నడిచే ప్రజాస్వామ్య వ్యవస్థలు. కాబట్టి భావజాల విభేదాల కారణంగా అలాంటి సినిమాలకు అవార్డ్స్ ఇవ్వకుండా పక్కన పెట్టడం కూడా ప్రజాస్వామ్య స్ఫూర్తికి విరుద్ధం. ఇక్కడే **ideological integrity** (సైద్ధాంతిక నిబద్ధత), **democratic fairness** (ప్రజా స్వామిక న్యాయము) అనే రెండు విలువలు వేరు వేరు మార్గాలుగా కాక, సమన్వయంతో కలిసి నడవాల్సిన పరిస్థితి ఏర్పడుతున్నది. ఈ వైరుధ్యానికి పరిష్కారం, అవార్డుల రూపకల్పనలోనే ఉంది. (కళాత్మక ప్రతిభ)కు ఓపెన్ కేటగి రీలు ఉండాలి. అదే సమయంలో గద్దర్ విలువలకు అనుగుణమైన ప్రత్యేక విభాగాలు, **Social Relevance** (సమాజంతో నిమిత్తం), **Cultural Representation** (సాంస్కృతిక ప్రాతినిధ్యం) ఉన్న తెలంగాణ కథాంశాలకు స్పెషల్ కేటగిరీని స్పష్టంగా రూపొందించాలి. అప్పుడు అవార్డులు ప్రజాస్వామ్యయుతంగా కూడా ఉంటాయి, భావజాలపరంగా అర్థవంతంగా కూడా నిలబడతాయి. అయితే ఈ మొత్తం చర్చ ఒక పరిమితి వరకు మాత్రమే వర్తిస్తుంది. అవార్డులు ఒక దిశను సూచించగలవు, కానీ పరిశ్రమను నిర్మించలేవు, ఇందుకు ప్రభుత్వ పాలసీలు కావాలి. తెలంగాణ ఫిల్మ్ అండ్ టెలివిజన్ ఇనిస్టిట్యూట్, స్థానిక కథలకు ప్రత్యేక ఫండ్‌లు, కొత్త దర్శకులకు ప్రొడక్షన్ గ్రాంట్లు, ఇవే అసలైన సాంస్కృతిక పెట్టుబడులు. ప్రభుత్వం ప్రోత్సాహకాలు ఇచ్చినప్పుడే తెలంగాణ నేపథ్య సినిమాలు తీయటానికి నిర్మాతలు ధైర్యంగా ముందుకు వస్తారు. ఆర్థిక భరోసా లేకుండా అవార్డులు మాత్రమే ఉంటే, అవి అలంకారాలుగా మిగిలిపోతాయి. అవార్డులు ఇంటి పైకప్పులాంటివి, పాలసీలు పునాది లాంటివి.

## త్రిషను వదిలిపెట్టి

# ఇల్లు చక్కదిద్దుకో..

### విజయ్‌పై బీజేపీ నేత సంచలన వ్యాఖ్యలు



తమిళగ వెట్రి కజగం అధినేత విజయ్ ను లక్ష్యంగా చేసుకుని బీజేపీ నేత నైనార్ నాగేంద్రన్ చేసిన వ్యాఖ్యలు తమిళ రాజకీయాల్లో ప్రస్తుతం పెను దుమారం రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో ప్రధాన పోటీ తన పార్టీకి, డీఎంకేకు మధ్యే ఉంటుందని, బీజేపీ వంటి పార్టీలు రేసులో లేవని విజయ్ చేసిన వ్యాఖ్యలపై నాగేంద్రన్ తీవ్రంగా మండిపడ్డారు. ఈ క్రమంలో ఆయన విజయ్ వ్యక్తిగత జీవితాన్ని ప్రస్తావిస్తూ, విజయ్ ముందు తన ఇల్లు దాటి బయటకు రావాలని, నటి త్రిష(రూావ్షీశీతీ ుతీఱంష్ట్రు)తో ఉన్న అనుబంధం నుంచి బయటపడితేనే ఆయనకు రాజకీయ వాస్తవాలు తెలుస్తాయని సంచలన వ్యాఖ్యలు చేశారు. విజయ్‌కు రాజకీయాల పట్ల కనీస అవగాహన లేదని, ఆయన కేవలం సినిమాల్లో డ్యాన్సులు వేసుకోవడానికే పరిమితమని ఎద్దేవా చేసిన నాగేంద్రన్, రాజకీయాల్లోకి వచ్చే ముందు తన కుటుంబాన్ని చక్కదిద్దుకోవాలని సూచించారు. రాజకీయ విమర్శలు చేయాల్సింది పోయి, ఒక నటుడి వ్యక్తిగత జీవితంపై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం తగదని విజయ్ అభిమానులు మరియు టీవీకే శ్రేణులు సోషల్ మీడియా వేదికగా ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దీంతో తమిళనాట పొలిటికల్ హీట్ ఒక్కసారిగా పెరిగింది.

# కేంద్ర క్యాబినెట్ భేటీలో కీలక నిర్ణయాలు

ఢిల్లీ, ఫిబ్రవరి 14

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన (శనివారం) కేంద్ర క్యాబినెట్ సమావేశం అయింది. ఈ సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. గోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది.



ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- ట్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

# ఈ ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదు


### హంగ్ వచ్చిన చోట్ల తమకే అనుకూలం



హైద్రాబాద్, ఫిబ్రవరి 14 :
సింగరేణి కార్మికులకు అండగా ఉంటామన్న సందేశం ఇచ్చే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి తాము మద్దతు ఇస్తున్నామని భారత రాష్ట్ర సమితి కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ అన్నారు. మున్సిపల్ పీఠాలకు సంబంధించి ఎక్స్ అఫీషియో ఓట్ల నమోదుపై సీఎస్, ఎస్ఈసీను కేటీఆర్, ఆ పార్టీ నేతలు కలిశారు. అనంతరం మీడియాతో కేటీఆర్ మాట్లాడుతూ... 30కిపైగా మున్సిపాలిటీలు గెలుస్తామని అనుకున్నాం.. కానీ, కొంత తగ్గిందన్నారు. హంగ్ వచ్చిన చోట్ల కూడా తమకు అనుకూలంగా ఉంటుందని చెప్పారు. స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదన్నారు. కరీంనగర్, నిజామాబాద్ మినహాయిస్తే బీజేపీ ప్రభావం ఎక్కడా లేదని, స్థానికంగా జరిగిన ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులుంటాయని, వాటి ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని కేటీఆర్ అన్నారు.

## ఇండియా వర్సెస్ పాకిస్థాన్‌కు

# వాన పడే ఛాన్స్



కొలంబో: టీ20 వరల్డ్‌కప్‌లో ఆదివారం పాకిస్థాన్, భారత్ మధ్య మ్యాచ్ జరగనున్నది. ఉత్కంఠభరిత ఆ పోరు కోసం రెండు జట్లూ సిద్ధం అవుతున్నాయి. అయితే ఆ మ్యాచ్‌కు వర్షం అడ్డంకిగా నిలిచే అవకాశాలు ఉన్నాయి. కొలంబోలోని ఆర్ ప్రేమదాస స్టేడియంలో మ్యాచ్ జరగనున్నది. అక్యూవెదర్ ప్రకారం.. ఆదివారం కొలంబోను వంద శాతం మేఘాలు కమ్ముకోనున్నాయి. సాయంత్రం వేళ సుమారు 13 శాతం మాత్రమే వర్షం పడే ఛాన్సు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే శ్రీలంక వాతావరణ హెచ్చరిక జారీ చేసింది. బంగాళాఖాతంలోని ఆగ్నేయ దిశలో అల్పపీడనం ఏర్పడనున్నది, దీని వల్ల వర్షాలు పడే అవకాశం ఉన్నట్లు శ్రీలంక వెదర్ శాఖ పేర్కొన్నది. వరల్డ్‌కప్ టోర్నమెంట్‌లోనే ఇండోపాక్ మ్యాచ్‌కు ఎక్కువ క్రేజీ ఉన్నది. ఇప్పటికే ఈ రెండు దేశాలు తమ గ్రూపుల్లో తొలి రెండు మ్యాచ్‌లను నెగ్గేశాయి. ఒకవేళ వర్షం వల్ల మ్యాచ్ రద్దు అయితే అప్పుడు అభిమానులు తీవ్ర నిరాశకు గురయ్యే అవకాశం ఉన్నది. భారత్‌తో ఆదివారం జరిగే మ్యాచ్‌ను ఆడేందుకు తొలుత పాకిస్థాన్ అంగీకరించలేదు. కానీ ఐసీసీ అల్టిమేటంతో దిగివచ్చిన పాక్ ఆ మ్యాచ్‌లో ఆడేందుకు ఆసక్తి చూపిన విషయం తెలిసిందే. అక్యూవెదర్ ప్రకారం ఆదివారం సాయంత్రం 5 గంటలకు ప్రేమదాస స్టేడియం పరిసర ప్రాంతాల్లో వర్షం పడే అవకాశం ఉన్నది. అంటే మ్యాచ్ మొదలు కావడానికి రెండు గంటల ముందు వర్ష సూచన ఉన్నది. కానీ మ్యాచ్ టైంలో వర్షం లేనట్లు చెబుతున్నారు. టెంపరేచర్ 27 డిగ్రీలు, హ్యూమిడిటీ 70ఎస్ ఉండనున్నది.

# ప్రజా సంక్షేమానికి ప్రజలు ఇచ్చిన తీర్పు : రాహుల్‌గాంధీ



పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 717, బీజేపీ 261 వార్డులను గెలుచుకు న్నాయి. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 చోట్ల జయకేతనం ఎగురవే సింది. అలాగే 7 కార్పొరేషన్లలో మూడింటిని కైవసం చేసుకుంది. మంచాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లు హస్తం ఖాతాలో చేరాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లతో సరిపెట్టుకుంది. మరో 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. ఈ ఫలితాలపై కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఇవాళ ఎక్స్ వేదికగా స్పందించారు. ఈ ఫలితాలు తమ పార్టీ సంక్షేమ పాలనకు, తెలంగాణ నమూనాకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని తెలిపారు. ఈ విజయం కాంగ్రెస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే తమ 'ప్రజల తెలంగాణ' లక్ష్యం స్థిరంగా ఉంటుందని హామీ ఇచ్చారు.

# బీఆర్ఎస్ అట్టర్ ఫ్లాప్..

ఢిల్లీ, ఫిబ్రవరి 14

తాజా ఎన్నికలు తమ భవిష్యత్తు రాజకీయ ప్రస్థానానికి ఓ 'ట్రైలర్' మాత్రమేనని, అసలు 'సినిమా' ముందుందని మాజీ ఎమ్మెల్సీ, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. బంజారా హిల్స్‌లోని జాగృతి కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ స్టేట్ కన్వీనర్ అంబటి జోజిరెడ్డి , హెచ్ఎంఎస్ ప్రధాన కార్యదర్శి రియాజ్ అహ్మద్ లతో కలిసి మాట్లాడుతూ... మరోవైపు బీఆర్ఎస్ కూడా గట్టి పోటీ ఇచ్చినప్పటికీ 16 మున్సిపాలిటీలను మాత్రమే గెలుచుకో గలిగిందన్నారు. ఒక కార్పొరేషన్ లోనూ ప్రభావం చూపలేకపోయిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో తెలంగాణ జాగృతి, ఆలిండియా ఫార్వర్డ్ బ్లాక్ తో కలిసి పోటీ చేసి అద్భుతమైన ప్రతిభ కనబరిచామన్నారు. తాము రాజకీయ పార్టీగా మారబోతున్నామని ప్రకటించిన తక్కువ సమయంలోనే ప్రజలు మమ్మల్ని ఆదరించారని కవిత చెప్పుకొచ్చారు. జాగృతి, ఫార్వర్డ్ బ్లాక్ కలిసి పోటీ చేసిన మున్సిపల్ ఎన్నికల్లో 40మంది విజయం సాధించారన్నారు. ముఖ్యంగా వడ్డేపల్లి మున్సిపాలిటీలో తమకు స్పష్టమైన మెజార్టీ లభించిందని ఆమె వెల్లడించారు. అధికారికంగా 33స్థానాల్లో తమ అభ్యర్థులు విజయం సాధించినప్పటికీ , మరో 7 చోట్ల బీఫామ్ సాంకేతిక కారణాల వల్ల స్వతంత్రులుగా గెలిచింది కూడా తమ అభ్యర్థులేనని కవిత తేల్చి చెప్పారు. గతంలో 90శాతం మున్సిపాలిటీలను గెలుచుకున్న బీఆర్ఎస్ ఇప్పుడు కేవలం 16 స్థానాలకే పరిమితమైందని కవిత అన్నారు. కాంగ్రెస్ వైఫల్యాలను ఎత్తిచూపడంలో బీఆర్ఎస్ అట్టర్

# ఎక్స్అఫీషియో ఓటుపై స్పష్టతనిచ్చిన రాష్ట్ర ఎన్నికల సంఘం

మున్సిపల్ ఎన్నికల ఫలితాల నేపథ్యంలో ఎక్స్అఫీషియో ఓటుపై రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టతని చ్చింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపీలు నియోజకవర్గ పరిధిలో ఎక్స్అఫీషియో ఓటు వినియోగించుకోవడం వివరణ ఇచ్చింది. ఎమ్మెల్సీలు, ఎంపీలు తమ నియోజకవర్గ పరిధిలోని ఏదైనా ఒక మున్సిపాలిటీలో ఎక్స్అఫీషియో ఓటు వినియోగించుకోవచ్చని రాష్ట్ర ఎన్నికల సంఘం తెలిపింది. అదే ఎమ్మెల్సీలు, రాజ్యసభ




సభ్యులు అయితే ఓటు ఉన్న మున్సిపాలిటీలోనే ఎక్స్అఫీషియో ఓటు వినియోగించు కోవాలని సూచించింది. మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో అధికార కాంగ్రెస్ పార్టీ కేవలం సగం మున్సిపాలిటీలను మాత్రమే దక్కించుకుంది. రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీల్లో కేవలం 66 మున్సిపాలిటీలకేపరిమితమైంది. ఏడు కార్పొరేషన్లలో 3 మాత్రమే దక్కించుకుంది. ఫలితంగా 36 మున్సిపాలిటీలు, 7 కార్పొరేషన్లలో హంగ్ ఏర్పడింది. ఈ క్రమంలో హంగ్ ఏర్పడిన మున్సిపాలిటీల్లో స్వతంత్రులతో పాటు ఎక్స్అఫీషియో ఓటు కీలకంగా మారింది. ఇక, ఈ నెల 16వ తేదీన మున్సిపల్ చైర్‌పర్సన్, కార్పొరేషన్ మేయర్ల ఎన్నిక జరగనుంది.



## ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని..
## ఆకట్టుకుంటున్న 'శ్రీనివాస మంగాపురం' ఫస్ట్ లుక్




వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో "ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని" అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది. ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్ఠాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

### ధనుష్‌తో పెళ్లి పుకార్లపై
# మృణాల్ ఠాకూర్ క్లారిటీ
### ఫుల్ క్లారిటీ.. ఏప్రిల్ 1న చేసుకుంటా అంటూ సెటైర్

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో "మేము కేవలం మంచి స్నేహితులమే" అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను యాంకర్ నేరుగా ఈ విషయంపై ప్రశ్నించాడు. "ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?" అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. "ఫిబ్రవరి 14 కాదు... ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!" అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, "ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది" అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది. గతంలో ఈ డేటింగ్ రూమర్స్‌పై మృణాల్ ఒక పోస్ట్ పెట్టి "విని నవ్వుకుంటాం" అని రాసింది. అయితే ఇప్పుడు మొదటిసారి ఓ ఇంటర్వ్యూలో డైరెక్ట్‌గా స్పందించి పూర్తి క్లారిటీ ఇచ్చింది. ప్రస్తుతం వీరిద్దరి మధ్య ఎలాంటి రిలేషన్ లేదని, కేవలం స్నేహం మాత్రమేనని మరోసారి స్పష్టమైంది.

# అట్లీ ప్రాజెక్ట్‌పై అల్లు అర్జున్ అసంతృప్తి ..
### షూటింగ్ స్లోగా సాగుతుండడంతో ఫుల్ సీరియస్..!



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెట్‌తో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే... సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ప్లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ -- అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.

# జానీ మాస్టర్ రీ-ఎంట్రీపై రచ్చ...
### రియాలిటీ షోకి చీఫ్ గెస్ట్‌గా పిలవడంపై నిరసనల సెగ!

ప్రముఖ కొరియోగ్రాఫర్ జానీ మాస్టర్ చుట్టూ ఉన్న వివాదం ఇప్పుడు బుల్లితెరపైకి పాకింది. గత కొంతకాలంగా లైంగిక వేధింపుల కేసులో ఆరోపణలు ఎదుర్కొంటూ, ప్రస్తుతం బెయిల్‌పై ఉన్న ఆయనను ఒక ప్రముఖ టీవీ ఛానెల్ నిర్వహిస్తున్న డ్యాన్స్ రియాలిటీ షోకి జడ్జ్‌గా నియమించడంపై పెను దుమారం రేగుతోంది. తన వద్ద అసిస్టెంట్‌గా పనిచేసిన యువతిపై లైంగిక దాడికి పాల్పడ్డారనే ఆరోపణలతో జానీ మాస్టర్‌పై గతంలో పోక్సో చట్టం కింద కేసు నమోదైన విషయం తెలిసిందే. ఈ కేసు కారణంగానే ఆయనకు ప్రకటించిన జాతీయ అవార్డును సైతం ప్రభుత్వం వెనక్కి తీసుకుంది. కొన్ని నెలల పాటు జైలు శిక్ష అనుభవించి, ఇటీవల షరతులతో కూడిన బెయిల్‌పై బయటకు వచ్చిన ఆయనను ఇలా ఒక వేడుకలో జడ్జ్‌గా ఉంచడం పట్ల నెటిజన్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ పరిణామంపై సామాజిక మాధ్యమాల్లో పెద్ద ఎత్తున నిరసనలు వ్యక్తమవుతున్నాయి. కేసు ఇంకా విచారణ దశలో ఉండగానే, తీవ్రమైన ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తిని ఇలా సెలబ్రేట్ చేయడం బాధితురాలికి అన్యాయం చేయడమేనని మహిళా సంఘాలు మరియు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. నిందితుడికి ఇలాంటి గౌరవం ఇవ్వడం సమాజానికి తప్పుడు సంకేతాలు పంపుతుందని విమర్శిస్తూ, సదరు షోను బహిష్కరించాలంటూ హ్యాష్‌ట్యాగ్‌లు ట్రెండ్ చేస్తున్నారు. న్యాయస్థానం తుది తీర్పు ఇచ్చే వరకు ఎవరినీ నేరస్థుడిగా ముద్ర వేయలేనప్పటికీ, నైతిక విలువల దృష్ట్యా ఇలాంటి నిర్ణయాలు వివాదాస్పదంగా మారుతున్నాయి.